సాహిత్య శీర్షిక

# వడ్ల చిలకలు

తల్లావఝ్ఝల పతంజలి శాస్త్రి

సుతారాంగా కంటి అద్దాలు తీసి తెల్లటి రుమాలుతో తుడిచి అందమైన ఆమె కళ్లకి తగిలించుకుంది చటర్జీ. చల్లటి గ్లాసు పలక మీది ఆకు పచ్చటి పెన్ తీసుకుని తెల్లటి ఆమె వేళ్ల మధ్య తిప్పుతూ అన్నదామె.

"ఏవంటారు, మీ కిష్టమేనా?"

విశ్వనాధం నిజానికి ఆమె ప్రశ్న సరిగ వినలేదు. ఆమె చేతిలో పెన్ను ఒకసారి ముట్టుకోవాలనిపించిందతనికి. గది చల్లగా ఉన్నా అతనికి కాసేపు ఉక్కా, కాసేపు చలిగానూ ఉంది. మాట్లాడాలనిపించలేద తనికి అలా, సాయంత్రం వరకూ ముఖ్యంగా వచ్చీరాని తెలుగులో ఇంగ్లీషు పదాలు కలిపి కొంచెం ఆగుతూ, తల పంకిస్తూ మున్నటి కనుబొమలు అర్థవంతంగా కదుపుతూ ఆమె మాట్లాడుతూంటే వినాలని ఉందత నికి. ఆమె మాట్లాడుతున్నంతసేపూ అతని ఒంటి మీద సన్నజాజులు పడుతున్నట్టుంది.

"యస్?" అందామె మళ్లీ.

విశ్వనాధం తల ఊపేడు చక్కగా తెల్లగా నవ్వుతూ "గుడ్" అందామె. ఇంతలో బంట్రోతు టీ తెచ్చేడు. తీసుకోమన్నట్టుగా ఆమె చెయ్యి ఊపి కుర్చీలో వెనక్కి వాలింది. ప్రస్తుతం విశ్వనాధం ఆమె చేత్తో ఓ కప్పు సైనేడ్ ఇచ్చినా కాదనే స్థితిలో లేడు.

"I am glad you are joining them". అనుపమ మళ్లీ అన్నది. తాగే కప్పు టేబిలు మీద పెట్టి ఫైల్లో కాయి తాలు వెతికి రెండు టైప్ చేసిన అరటావు కాయితాలు పైకి తీసింది. చదువుతూ, తల పంకిస్తూ అంది. "Right. మీరు ఆరోనంబరు అవుతారు. తమిళ్‌నాడు నుంచి ఒకరు జాయినయ్యేరు."

తల మళ్లీ ఊపేడు విశ్వనాధం. కింది పెదవిని పంటికింద నొక్కుతూ భృకుటి ముడిచి ఆలోచనలో పడింది అనుపమ చటర్జీ. చంటి పిల్లాడు ఏడిచినట్టు ఫోన్ మోగింది. చిరు విసుగుతో ఫోన్ అందు కుందామె. తరువాత అయిదు నిముషాలు ఆమె 'ఊ' 'ఊ' అంటూ వింటూ ఉండి పోయింది. ఎడం చేతివేళ్లు టేబిలు మీద మెత్తగా దరువు వేస్తున్నాయి. ఆ చేతివే లికి చిన్న కెంపు పొదిగిన సన్నటి ఉంగరం. సన్నటి పొడుగాటివేళ్లకి ఎరుపురాయి ముద్దొ స్తోంది. విశ్వనాథానికి మాట పూర్తిగా పడిపోయింది.

"సరే. రమ్మని చెప్పండి." ఫోన్ పెట్టే సింది చటర్జీ. సూటిగా విశ్వనాధం వేపు చూస్తూ "Why dont you come to my place this evenig, say, around six?" అందామె.

"సరే మేడమ్."

నమస్కారం చేసి బైటపడి లూనా మీద రోడ్డుకి కనీసం అడుగు ఎత్తులో ఇంటికి చేరేడు విశ్వనాధం. ఇంటికి చేరడం మమూలు ధర్మామీటర్లు చూపించ లేని నూట ఆరు డిగ్రీల జ్వరంతో చేరేడ తను. లోపలికి అడుగు పెట్టగానే విశ్వనాధం తండ్రి ఎదురయేడు.

"ఏమైందిరా?"

లోకంలోకి అడుగు పెట్టిన తరు వాత మొట్టమొదటి మనిషిని చూసినట్టు చూశాడు విశ్వనాధం. ఒక్క క్షణం ఆయన దేన్ని గుర్రించి అడుగు తున్నాడో అర్థం గాలేదు.

"ఏం లాభంలేదందా? సుబ్బారావు మాట్లాడతానన్నాడే." విశ్వనాధం తల్లి కూడా వచ్చింది.

"వాణ్ని కాస్త ఊపిరి తీసుకోనివ్వండి, రాగానే......"

విశ్వనాధం కుర్చీలో కూచున్నాడు. ఎదుటి కుర్చీలో తండ్రి. ఏం చెప్తాడోనని తల్లీ అతని వేపే చూస్తోంది.

-"సాయంకాలం రమ్మన్నారు." అన్నా డతను.

"అంటే ఇస్తాననా, ఇవ్వననా! నువ్వు ఆవిడతో సరిగా మాట్లాడేవా అసలు?"

"ఆ"

"మరి సాయంత్రం ఏమిటి?"

"ఏమో, ఇంటికి రమ్మన్నారు."

వెంటనే ఆయన ముఖంలో నవ్వొచ్చి పడింది. భార్యవేపు చూస్తూ అన్నారాయన.

"కలక్టరు ఇంటికి రమ్మందంటే వీడికి ఇచ్చే ఉద్దేశం ఉందన్నమాట. ఏరా, నువ్వు బాగానే మాటాడేవా? సబ్‌కలక్టరంటే రేపోమాపో కలక్టరవుతుంది ఏమిటనుకుం టున్నావో."

విశ్వనాథం నవ్వేడు, ఆమె జ్ఞాపకం వచ్చి.

"సరే. టంచనుగా ఆవిడ చెప్పిన టైముకి వెళ్ళు. చెప్పులు బయటవదిలి లోపలికి వెళ్లాలి."



'ఆహ్వానం' ప్రచురించే విలువైన క్రొత్తకథల విశ్లేషణలో పాఠకుల్ని, రచయితల్ని పాల్గొనవలసిందిగా కోరుతున్నాం. తమ అభిప్రాయం సంక్షిప్తంగా, సమీక్షాత్మకంగా రాసి పంపితే ఎన్నిక చేసిన వాటిని ప్రచురించటమే గాక 50రూ. పారితోషికం కూడ పంపుతాం. —ఎడిటర్



నిజానికి ఇప్పుడే వెళ్లి ఆమె బంగళా ముందున్న వేపచెట్టు కింద సాయంకాలం వరకూ కూచోవాలనుంది విశ్వనాథానికి. కొత్త జీవితానికి దారి చూపించిన దేవతలా తప్ప ఆమె మామూలు బెంగాలీస్త్రీలా అతనికి కనిపించడం లేదు. ఆమె చిరునవ్వులో ఎంత హుందాతనం, వెలుగూ ఉన్నాయి! విశ్వనాథం తను చూసిన, బంధువుల స్త్రీల

సందర్భ్నీ జ్ఞాపకం చేసుకుని పరిశీలించాడు. ఆవకాయబద్ద చీకడానికి తప్ప ఏ స్త్రీ మూతీ ఎందుకూ పనికిరాదనిపించిందతనికి.

"ఊ. ఇంకేవ ంది!"

"ఏవుంది, మామూలే, నా సర్టిఫికెట్లు చూసింది. స్పోర్ట్సు గురించి అడిగింది. ఏదో అవే."

"ఇచ్చే ఉద్దేశం లేకపోతే అవన్నీ ఎందుకు మాటాడుతుందిలే. కలెక్టరంటే ఎంత పవరుంటుందో తెలుసా? ఇంకా ఇప్పుడు నయం. దొరలున్నప్పుడు కలెక్టర్లంటే మహారాజులన్నమాట. ఆ టీవీ, దర్జా. ఎంత భయభక్తులతో ఉండేవాళ్లం అనుకున్నావు, అగ్గగ్గ లాడిపోయే వాళ్లం. బాగా పని చేస్తే మెచ్చుకోలూ ఉండేది. కాంప్‌బెల్ అని ఓ కలెక్టరుండే వాడు. వాడితో ఓ సారి అన్నవరం కేంపు కెళ్లేం. మా అమ్మ మామూలుగా పెరుగూ అన్నం, ఒక ఆకులో దోసావకాయ పొట్లం కట్టి ఇచ్చింది. సరిగ్గా భోజనానికి కూచోబోతూండగా అలా ఒచ్చేడ్రా దొర. దోసావకాయ చూసి "వాటీస్ దిస్" అన్నాడు. "పికెల్సార్" అన్నాన్నేను. కొంచెం రుచి చూపించమన్నాడు. ఇహ తర వాత ఎంత మెచ్చుకున్నాడనుకున్నావు? కోటీశ్వర్రావూ, ఇహ దొర నిన్ను వదల్డోయి అనే వాళ్లు మా వాళ్లంతా."

"ఆ దిక్కుమాలిన దోసావకాయ పురాణం కాపరానికి ఒచ్చినప్పటినుంచీ చెప్తూనే ఉన్నారు."

"నీ మొహం అసలెప్పుడేవా దొర మొహం చూస్తే నీకు తెలుసుండేది."

కానీ విశ్వనాథం కోటీశ్వర్రావు గారి మాట ఒక్కటి వినలేదు. అతని కళ్లముందు మాత్రం ఒక పెద్ద తులాభారం. ఒకవేపు నూట ఇరవైరెండు కాంప్‌బెల్లులు, మరోవేపు అనుపమ చటర్జీ కూచుని కనిపించారు. కలెక్టర్లు కూచున్నవేపు ఆకాశంలో ఉంది. లుంగీ చుట్టుకుని వరండాలో మంచం మీద పడుకుని కళ్లు మూసుకున్నాడు విశ్వనాథం. అనుపమ మాటలు మంత్రంలా పని చేస్తున్నాయతని మీద.

కోటీశ్వర్రావుగారు తాలూకా ఆఫీసులో పని చెయ్యకపోయినా, ఆయన బాల్య స్నేహితుడికొడుకు ప్రస్తుతం సబ్‌కలెక్టరా ఫీసులో పనిచెయ్యకపోయినా, చిన్న భార్య సాధింపు భరించలేక బజారువెళ్లి అతన్ని కల వకపోయినా విశ్వనాథం అలా నాలుగులీటర్ల రెడ్‌వైన్ తాగినట్టు మంచానికి అతుక్కుపోయేవాడు కాదు. చిన్న బజార్నించి చాలా

దశాబ్దాలు గడిచే కొద్దీ రాజకీయ, వైజ్ఞానిక, సామాజిక రంగాలన్నింటి పరివర్తనలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ మార్పులన్నీ మనిషి జీవనగతిపై ఆలోచనారీతిపై ప్రభావం చూపిస్తూనే ఉంటాయి.

సమాజంలో, మానవ జీవితంలో వచ్చిన మార్పులే రచయితల భావనలలివి, ఆలోచనా శక్తిని ప్రభావితం చేస్తాయి. తత్ఫలితంగా రచయిత ఎన్నుకొనే ఇతివృత్తం మారుతుంది. సమస్యల స్వరూపం మారుతుంది. రచనా సంవిధానం మారుతుంది. ఏది మారినా మౌలికమైన సాహిత్యపు విలువలు, జీవితపు విలువలు మారవు. మారని ఈ విలువలున్న కథైనా, నవలైనా మరే ఇతర రచనైనా అది ఈతరం రచయిత రచించినదైనా గానీ సాహిత్యాభిమానుల ఆదరణను చూరగొంటుంది. కాలాతీతమైన విలువల్ని ఆవిష్కరిస్తుంది. అందులో సందేహం లేదు. ఈ విలువల్ని ఎత్తిచూపే ప్రయత్నంలో భాగంగా ఈనాటి కథకుల విలువైన రచనల్ని ఆహ్వానం మీకు అందిస్తోంది.

వేగంగా ఒచ్చేరు కోటీశ్వర్రావుగారు.

"వీడేడీ?" గుమ్మంలోంచే అడిగారాయన.

"నీకేవేనా చెప్పి వెడుతున్నాడా?"

"వెధవ తిరుగుళ్లూ వీడూను. సరే సంచీ తీసుకో"

విశ్వనాథం ఎనిమిదయ్యేసరికి ఇంటికొచ్చేడు. అతను బిం.కాం. మంచి మార్కులతో పాసయ్యాడు. ఉద్యోగప్రయత్నాలు ప్రారంభం అయ్యేయి. గతనాలుగు నెలల్నుంచీ తండ్రి ప్రోత్సాహ సాధింపుతో టైపూ, షార్టు హేండూ నేర్చుకుంటున్నాడు. ఇంట్లోకి అడుగు పెడుతూండగానే ప్రారంభించారాయన. సబ్‌కలెక్టరాఫీసులో కొన్ని తాత్కాలిక ఉద్యోగాలు భర్తీ చేస్తున్నరట. ( "సుబ్బారావు మనం గనక రహస్యంగా చెప్పేడు.") ఆరునెల్లనుంచి ఏడాది వరకూ ఉంటాయి ఉద్యోగాలు. ("పర్మినెంటూ అవొచ్చు") విశ్వనాథానికి పల్లేరు కాయ మింగినట్టనిపించింది. ఏ బేంకు ఉద్యోగవో, లేదా హైదరాబాద్‌లో ఏదో ఒక ఉద్యోగం సంపాయించి వెళ్లిపోదామనిఅతని ఆశ.

"రేపు మంచిరోజే. అప్లికేషన్ రాసి సబ్‌కలెక్టరుగారిదగ్గరికెళ్లు. ఎవరో ఆడకలెక్టరు. మళయాళీయో బెంగాలీయో. కాస్త జాగ్రత్తగా, తెలివిగా మాటాడిరా." తలూపి వెళ్లిపోయాడు విశ్వనాథం. మర్నాడు అప్లికేషన్ రాసి తండ్రికి ఏడుసార్లు చదివి వినిపించి ( "I remain your most obedient servant") మొత్తానికి స్వహస్తాలతో టైప్ చేసి పదకొండు గంటలకల్లా సబ్‌కలెక్టరు ముందు హాజరయ్యాడు. తన పేరున్న చీటీ ఆమెవేళ్లమధ్య రెపరెపలాడుతోంది. చిరునవ్వు నవ్వి కూచోమందామె. మూడు క్షణాల తరవాత అతను ఎందుకు వచ్చాడో సరిగా జ్ఞాపకంలేదతనికి. ఆమే జ్ఞాపకం చేసింది. అతని సర్టిఫికెట్లు చూస్తూ, బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ సర్టిఫికెట్ చూసి " I see" అంది అనుపమ.


"బాస్కెట్‌బాల్ అంటే నాకు చాలా ఇష్టం." అందామె. తరవాత ఆ జిల్లాలో పేరున్న ఆటగాళ్ల వివరాలు అడిగింది.

"కాలేజీలో ఆడేదాన్ని"

ఆమెతో చదువుకున్న ప్రేక్షకుల కంటే ఈ ప్రపంచంలో అదృష్టవంతులెవరూ లేరనిపించిందతనికి

"Okey, Lets talk మీకీ ఉద్యోగం అవసరమా?" అని ప్రారంభించి ఉద్యోగాల గురించీ, యువకుల ఆదర్శాల గురించీ చిరునవ్వుల నగిషీలు చెక్కిన వాక్యాలతో అనుపమ చటర్జీ మాట్లాడింది. విశ్వనాథం ముందు ఒక కొత్త ప్రపంచం ఆవిష్కరించిందామె.

" ఇటువంటి చిన్న ఉద్యోగంలో కూరుకుపోయేకంటే స్టేట్‌గానీ సెంట్రల్ సర్వీసెస్‌కి మీరు ఎందుకు ప్రయత్నించరు? మీలాంటి యువకులు ప్రభుత్వానికి అవసరం. నిజాయితీ, ఆదర్శాలు గల వ్యక్తులు ఇవాళ దేశానికి అవసరం. You most have ambition జీవితానికి ఒక Ideal ఉండాలి. అందులో మీరు Sportsman గదా. Spirit of compeletion నిత్య జీవితంలో ఉండాలి. చిన్న ఒత్తిడికి, కష్టాలకీ లొంగిపోతే జీవితం ఏం కావాలి? Please think about the contry also మీకు కావలసిందల్లా ధైర్యం, ambition ఏవంటారు? కష్టపడితే మీరు సాధించగలరు. It is like winning a game. Workhard Mr. Vishwanadam. You can do it" విశ్వనాథానికి భుజాల్లోంచి రెక్కలు




బాగా పొద్దుపోయే వరకూ ఇంటికి రాలేదు. అతని ఉత్సాహం చాలా భాగం నీరుగారి పోయింది. సబ్ కలెక్టరు కావడం అంత సులభం కాదని తెలిసిపోయింది. మోటారు సైకిలు మీద దేశాన్ని చూసి పెద్ద విజేతలా వెనక్కి వచ్చి అనుపమా చటర్జీ చిరునవ్వు గెలుచుకుని I.A.S. రాద్దామనుకున్నాడు విశ్వనాథం. మొదటిసారిగా అతనికి జీవితం మీద రుచీ, కొత్త దృక్పథం ఏర్పడ్డాయి. ఇంట్లో గొడవ ఎందుకో అతనికి అర్థం కావడంలేదు.

రాత్రి ఇంటికి వచ్చేసరికి వరాండాలో సిగరెట్టు కాలుస్తూ పెదనాన్న, సుబ్బారావు, తండ్రీ కనిపించేరు. క్షణం సేపు తటపటాయించాడు విశ్వనాథం. అతన్ని చూడగానే కేకేశాడు పెదనాన్న.

"ఏరోయ్. దా. దా" "షికారెళ్లి వచ్చావేవిటయ్యా?" అడిగేడు సుబ్బారావు. చూచాయగా వ్యూహం తెలిసిపోయింది. విశ్వనాథానికి. ఆ కబుర్లూ ఈ కబుర్లూ తప్ప అసలు విషయం ప్రస్తావించకపోవడంతో విశ్వనాథం కాస్త తేలికపడ్డాడు. కాసేపటికి 'ఇప్పుడేవస్తా' నంటూ లోపలికి వెళ్లేరు కోటీశ్వరరావుగారు.

"ఊ. ఏవంటోదయ్యా మీ బాసు?" అన్నాడు సుబ్బారావు. కాస్త ప్రాణవాయువు సోకినట్టయింది విశ్వానికి. విశ్వనాథం మాటలన్నీ ఓపిగ్గా విన్నారు ఇద్దరూ. మధ్యలో ఏవో అడుగుతూ నవ్వుతూ విశ్వనాథాన్ని ఇంటి కక్ష్యలోకి తీసుకొచ్చేరు. కొత్త సిగరెట్ వెలిగిస్తూ "ఏవిటో సైకిల్‌యాత్ర అంటా దేమిట్రా మీ నాన్న?" అన్నాడు పెదనాన్న.

ఉత్సాహంగా చెప్పేడు విశ్వనాథం. అంతే ఉత్సాహంగా విన్నారిద్దరూ. అంతా విని పెదనాన్న అడిగేడు.

"మరేం చేద్దామనుకుంటున్నావు?"

ఆయన తన పక్షం అని అర్థమైందతనికి వెడదామనుకుంటున్నా నన్నాడు. తల ఊపి, గంభీరంగా, అనునయంగా అరగంట సేపు మాట్లాడేడు పెదనాన్న.

"..........నువ్వన్న దాంట్లో తప్పేవీ లేదు. కాస్త నాలుగు ఊళ్లూ నీ వయసులోనే తిరగాలి. కలెక్టరవడం కంటే అదృష్టం ఏవుంది? ఒరే, నువ్వు కూడా నా కొడుకువే. అనుభవంతో చెప్తున్నాను. అర్థం చేసుకో. పరిగెత్తి పాలు తాగేకంటే నుంచుని నీళ్లు తాగడం నయమని మన పెద్దలు ఎందుకన్నారంటావు? కొన్ని వినడానికి బావుంటాయి. ఆ సైకిల్ యాత్రలో మన ఖర్మగాలి ఏ ప్రమాదమో జరిగిందనుకో. మీ అమ్మ మనకి దక్కదు. నాన్నంటావా, గుండె రాయి చేసుకుంటాడు. కీడెంచి మేలెంచమన్నారు దేనికయినా. అవునా?" సుబ్బారావు అందుకున్నాడు.

"మరీ ఈ మధ్య రోడ్డు ప్రమాదాలు ఎక్కువైపోయాయి. వెధవలు తాగి లారీలు తోలడం, మనుషుల్ని చంపడం. పైగా హిందూస్తానీ లారీవాడయితే మరీ ఘోరం. గుద్దెయ్యడం, వెళ్లిపోవడం. మన రాత బాగా లేకపోతే ఏం చెయ్యగలం? పైగాఆ విస్సూ, నానా నీళ్లూ తాగీ, అడ్డమైన తిళ్లూ తినీ ఆరోగ్యం చెడితే ఇంకేవేనా ఉందా? నిన్ను ఏ గవర్నమెంటు ఆస్పత్రిలోనో పడేసి వాళ్లు చక్కాపోతారు. అంటే అలా జరుగుతుందని కాదు. అయినా ఇహ టెలిగ్రాములూ, మీ నాన్న అక్కడికి పరిగెత్తి, పాపం ఈ వయసులో ఆయన్ని క్షోభ పెట్టడం నీకేం సబబు?"

పెదనాన్న అన్నాడు.

"పెద్దవాణ్ని, నే చెప్పేది జాగ్రత్తగా విని రాత్రి ఆలోచించు. మనకేం వుందిరా? మీ నాన్నా, నేనూ చిన్నతనంలోనే ఉద్యోగాల్లో ప్రవేశించి కష్టపడి సంసారాలుఈదేం పొలవా పుట్రా? దేవుడుండబట్టి ఏదో చెరో కొంపా కట్టుకున్నాం. చదువులు చదివించేం. ఈ I.A.S.లూ అవీ మంచివే, కాదన్ను. కానీ మన వెంతరా? కళ్లలో ఒత్తులు వేసుకుని చదివినా మన ఖర్మ గాలి రాలేదనుకో. తట్టుకోగలవా? పైగా కుర్రతనం, నీకు తెలీదు. ఈ పరీక్షలన్నీ శుద్ధ మోసం. ప్రతి పీసుగా లంచాలు మరిగి పేపర్లు అమ్మేసి పాసుచేయిస్తారు. ఆ లంచాలూ ఇవ్వలేం, ఆ మోసాలూ చెయ్యలేం.' '

"కష్టపడి చదువుతాను." నసిగేడు విశ్వనాథం.

"నిజమే కానీ మన రాత ఎలా ఉందో దాన్ని మార్చడం నీ వల్లా, నా వల్లా అవుతుందా? మీ నాన్నకి నువ్వంటే ప్రాణం. అందరి కంటే చిన్నవాడివి గదురా. పాపం వాడు నువ్వేదో త్వరగా ఉద్యోగంలో జేరతావనీ, ఏదో మురుసుకుపోతున్నాడు. చిర్రుబుర్రు లాడతననుకోకు. వాడికి నువ్వంటే ఎంత ఆపేక్షో ఆలోచించావా?"

విశ్వనాథానికి దరిదాపు కళ్లు చెమర్చేయి. తండ్రికి తను ఏదో ద్రోహం తలపెట్టానన్న భావం మనసులో పడింది.

"ఉద్యోగంలో చేరి, ఒక నెల శలవు పారేసి అలా కాశీ వరకూ సరదాగా వెళ్లిరా. ఎవడు కాదంటాడో చూస్తాను. నేను ఎక్కిస్తాను రైలు. సరే, పెళ్లి చేసుకుని పెళ్లాంతో వెళ్లావో మరీ బాగు."

"హనీమూన్" అన్నాడు సుబ్బారావు.

విశ్వనాథం సిగ్గు పడ్డాడు.

"ఒరే, ఆ ఉద్యోగంలో చేరు. కాళ్లూ కడుపులూ పట్టుకుని పర్మనెంటు చేయించే పూచీ నాది. హాయిగా, ఉన్న ఊళ్లో ఉద్యోగం. ఏదో ఇల్లు ఉంది. మహరాజులాగడిచిపోతుంది. మన కుటుంబాల్లో కలిసిపోయే సంబంధం చూసి పెళ్లి చేసేతీకుండగానే చేసేస్తాను. నువ్వు రిటైరయ్యే నాటికి కొడుకులు అంది వస్తారు. మనకి ఉన్నంతలోనే ఉండడం నేర్చుకోవాలి. అదీ అసలు రేపు ఆదివారం అన్నవరం వెళ్లి స్వామి వారికి జుట్టు ఇచ్చిరా. దరిద్రం వదిలిపోతుంది."

సుబ్బారావు నవ్వుతూ అన్నాడు.

"బాగా చెప్పేరు. దేవుడు తల్చుకుంటే ఇహనేంగావాలి. విస్సూ, నువ్వు నా

పుట్టుకొచ్చినట్టయింది. ఏవో విద్యుదయస్కాంత తరంగాలు అతన్ని భూకక్ష్యలోంచి వెలుపలికి లాగేశాయి. స్తోత్రం విన్న ఆంజనేయుడులాగ అయిపోయాడు. ఎన్నడూ కలగనంత ఉత్తేజం కలిగిందతనికి. తండ్రిగానీ, పెదనాన్నగానీ, స్నేహితులుగానీ ఎవరూ, ఎప్పుడూ అతనికి జీవితానికి సంబంధించిన ఈ మౌలిక అంశాల గురించి చెప్పలేదు. చిన్నప్పుడు దీపావళికి తిప్పిన ఉప్పపొట్లం జ్ఞాపకం వచ్చిందతనికి. నిప్పురవ్వలు చిమ్ముతూ ఒక వలయాన్ని తనే ఏర్పరుచుకున్నాడు. జీవితానికి ఇన్ని రంగులున్నాయని గానీ, మహత్తు ఉందనిగానీ అతనికి తెలీదు. ముఖ్యంగా తన జీవితాన్ని మలుచుకోవడంలో ఎవరి సహాయం అఖ్ఖర్లేదని తెలీడం గొప్ప ఆనందంగా ఉందతనికి.

"ofcourse మీరు కాదంటే మీకే ఉద్యోగం ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. Its no problem కానీ రెండు రోజులు ఆలోచించి ఒక నిర్ణయానికి రండి. A whole life is befor you"

బలంగా తల ఊపేడు విశ్వనాధం.

"Oh, I forgot." అంది అనుపమ.

" Excellent మంచి టైముకి వచ్చేరు. మీకో గొప్ప అవకాశం ఇవ్వగలను". సొరుగులోంచి ఒక ఉత్తరం తీసి ఇచ్చిందామె. కేరళ నుంచి నలుగురు యువకులు మోటారు సైకిళ్లమీద ఢిల్లీ వరకూ యాత్రచేస్తున్నారు. దేశ సమైక్యత, మత సహనం యాత్ర ఆదర్శం. తమిళనాడులో ఒక యువకడు కలుస్తున్నాడు. ఆంధ్రదేశం నుంచి ఎవరేనా చేరితే బాగుంటుందనీ, ఎప్పుడు వెనక్కి రావాలనిపించినా ఒచ్చెయ్యొచ్చనీ ఉత్తరం సారాంశం.

"ఏవంటారు? మీ కిష్టమేనా?"

విశ్వనాధం తల ఊపేడు.

"గుడ్. ఇది గొప్ప అనుభవం. దేశాన్ని చూడ్డం, అనేక మందిని కలుసుకోవడం, కష్టసుఖాలు తెలుసుకోవడం ఇదంతా మాటల్లో చెప్పలేని అనుభవం. మీరు జన్మలో ఈ adventure ని మర్చిపోలేరు. You will fell you belong to a big great contry. ఈ వ్యత్యాసాలన్నీ పైకి కనబడేవే. అయితే మీకు Vehicle కొంతమనీ ఏర్పాటు చేస్తాను."

మధ్యలో ఎప్పుడో కుమకుపట్టింది. చటుక్కున మెళుకువ వచ్చి చూస్తే మూడున్నర అయింది. విశ్వనాధానికి ఒళ్లుమండిపోయింది. ఇంక ఇవాళ సాయంత్రం అవుతందని నమ్మకం పోయిందతనికి మొత్తానికి సూర్యుడికీ గొడవలు లేకపోవడంవల్ల ఆయన దారిన ఆయన పోగానే స్నానం చేసి చంకల్లో కొంచెం ఎక్కువ పౌడరు వేసుకుని రోడ్డుమీద నడిస్తే దుమ్మూధూళీ పడుతుందని రిక్షా ఎక్కి సబ్ కలెక్టరు బంగళాకి వెళ్లేడు విశ్వనాధం. చీకటి పడింది. పున్నాగపూలు అనుపమ చిరునవ్వుమల్లే కమ్మటి వాసనలు వెదజల్లుతున్నాయి. పొడవాటి వరండా చివర తెల్లబట్టల్లో బంట్రోతు. ఎక్కడో పిట్ట అరుపు తప్ప అంతా నిశ్శబ్దంగా ఉంది. ట్యూబులైటు వెలుగులో, ఫానుకింద కాయితాలు చూసుకుంటోంది అనుపమ. లోపలికి రాగానే మొగం తిరిగి పడిపోయినంత పనైంది విశ్వనాధానికి. కనకాంబరం రంగు చుడీదార్, దుపట్టా. తెలుపూ, ఎరుపూ కలిసిన పువ్వులా ఉంది అనుపమ. గ్లాసెడు చల్లటి నీళ్లు తాగేడతను. అతను టీ తాగుతూండగా కాయితాలు చూసేసి పక్కకి నెట్టి టీ కప్పు అందుకుందామె.

తండ్రిగానీ, స్నేహితులుగానీ ఎవరూ ఎప్పుడూ అతనికి జీవితానికి సంబంధించిన ఈ మౌలిక అంశాల గురించి చెప్పలేదు. చిన్నప్పుడు దీపావళికి తిప్పిన ఉప్ప పొట్లం జ్ఞాపకం వచ్చిందతనికి. నిప్పురవ్వలు చిమ్ముతూ ఒక వలయాన్ని తనే ఏర్పరచుకొంటున్నాడు. జీవితానికి ఇన్ని రంగులున్నాయనీ, మహత్తు ఉందనిగానీ అతనికి తెలియదు. ముఖ్యంగా తన జీవితాన్ని మలచుకోవడంలో ఎవరి సహాయం అక్కర్లేదని తెలీడం గొప్ప ఆనందంగా ఉందతనికి.

"So?"

"నేను కూడ వెళ్తాను మేడం."

"great. I will make the arrangements. మీరు మళ్లీ ఆఫీసులో ఒచ్చేవారం కలవండి."

"యస్ మేడం."

"Okay then. I think I am tired"

బయట పున్నాగ చెట్టుకింద కాసేపు నిలబడి గుండెనిండా తియ్యటి గాలి పీల్చుకుని రోడ్డుమీదికి నడిచేడు విశ్వనాధం. తిన్నగా పార్కుకి వెళ్లి బెంచీ మీద పడుకుని రెండు సిగరెట్లు కాల్చేడు. తనుకష్టపడితే సబ్ కలెక్టరు కావడం ఖాయం.

విశ్వనాధం ఇంటికి చేరేసరికి 8.25 అయింది.

8.39 వరకూ కోటీశ్వర్రావుగారు దరిదాపు అపస్మారక స్థితిలో కొడుకు మాటలు విన్నాడు.

8.41 కల్లా, ఇంట్లో బాగా దగ్గిరివాళ్లు పోయిన వాతావరణం ఏర్పడింది.

9.2ని.ల నుంచీ 9.28 వరకూ కోటీశ్వర్రావుగారు కొడుకుని తిట్టేరు. ("ఇంక నువ్వు బాగుపడ్డం కల్ల.")

ఆయన రెండు మెతుకులు తిని అన్నగారింటికి వెళ్లిపోయాడు.

"ఇలా చేసుకొచ్చేవేవిరా నాయనా?" అంది విశ్వనాధం తల్లి.

"నేనేం చేశానే? యాత్రలో వెళ్తే ఎంత మంచిదో నీకేం తెలుసు?" తల్లికి యాత్ర గురించీ, తన ఆశయాల గురించీ వివరించాడతను. అంతా విని అన్నదామె.

"అవన్నీ మన కెందుకురా? ఎక్కడుంటావో, తిన్నావో, తిన్లేదో ఏ జరవో వస్తే చూసే దిక్కు ఉండదు. ఆ వెధవ సైకిళ్ల మీద అంత దూరం వెళ్లక పోతేనేం? కూటికా, గుడ్డకా?"

ఆమె కళ్లు ఒత్తుకుంది.

"ఏదో కొంప మునిగి పోయినట్టు మాట్లాడతారేం? నేనేం దేశాలు పట్టిపోతున్నానా? నెల రోజుల్లో తిరిగొస్తాం."

"నీకేం నాయనా, అలాగే ఉంటుంది. నాన్న పెద్దవారైపోయారు గదా. కడుపులో చల్ల కదలకుండా ఇక్కడే ఏదో చిన్నో, పెద్దో ఉద్యోగం చూసుకోవాలిగానీ ఇదేం పన్లు నాయనా? ఉట్టికెక్క లేనమ్మ స్వర్గానికెక్కిందనీ, మరీ పెద్ద పోకడలు పోకూడదు. ఆవిడకేం ఎన్నేనా చెప్తుంది. ఎక్కడ ఉద్యోగం ఇవ్వాలో అని నీకు బాగా మారిపోసింది. నీకేనా తెలియాలా? ఇంకోళ్ల దగ్గిరయితే బాగా డబ్బు గుంజి నౌకరీ వేయిస్తుంది. ఆ హిందీ ముండల్ని నమ్మడానికి వీల్లేదు."

"హిందీగాదు, బెంగాలీ. అయినా ఆవిడ లంచాలు తినే బాపతుకాదు. నా మంచి గురించే చెప్పింది. ఇష్టంలేకపోతే ఉద్యోగం ఇస్తానంది."

"ఆ ముక్క అందా? ఇంకేం, వెళ్లి ఉజ్జోగం ఇమ్మని అడక్క ఈ తిక్కమాటలు ఎందుకురా! నన్ను ఎడిపించకునాయనా."

"అంటే నాకేం తెలీదంటావా?"

ఆలస్యంగా ఒచ్చేరు కోటీశ్వర్రావుగారు. తల్లితో ఏదో గుసగుసలాడేరు.

మర్నాడంతా తండ్రీ కొడుకులు మాట్లాడుకోలేదు. కోటీశ్వర్రావుగారు వేడెక్కిన ఇంజన్లా ఉన్నారు. విశ్వనాధం రెండు మెతుకులు తిని బయటకి పోయి

చిన్న తమ్ముళ్లాంటి వాడివి. దేవుడి మీద ఒట్టేసి నీకు మాట ఇస్తున్నాను. నువ్వు ఉద్యోగంలో చేరు. ఏడాది తిరక్కుండా పర్మనెంటు చేయిస్తాను. మాకా సులువులు తెలుసు గదా. రెండో ఏడు తిరిగే సరికి నీ చేత స్థలం కొనిపిస్తాను. తరవాత నీకు ఓపిక ఉన్నప్పుడు నాలుగ్గదులు వేసుకో. అదీ నా మాట మీద నమ్మకం ఉందిగదా. మా కలెక్టరుగారు ఏదో చెప్తారు. దేశం గురించి నువ్వూ నేనూ ఏవీ చెయ్యలేం. పైగా వాళ్లు ఏ ఊరు వెడితే అక్కడి మాటలు చెప్తారు. అంతా షో. నీలాంటి అమాయకుడు పదిమందితో అంటాడా, అనడా? ఆమెగారికి మంచి పేరొస్తుంది. ఇవన్నీ ఎన్ని చూశానంటావు?"

"బంగారంలాటి మాటన్నావురా. వాళ్లకి అవన్నీ ట్రయినింగులోనే చెప్పి పెడతారు. లేకపోతే ముక్కూ మొగం తెలీని నీమీద ఆమెకేవిటీ?" అన్నాడు పెదనాన్న.

మరోగంటసేపు ఉండి వెళ్లిపోయారు ఇద్దరూ.

రాత్రంతా విశ్వనాథం తల్లి ముక్కు ఎగపీలుస్తూ కళ్లు తుడుచుకుంటూనే ఉంది.

విశ్వనాథం ఉద్యోగంలో చేరేడు.

సుబ్బారావు స్థలం కొనిపించాడు.

ఆరేళ్ల తరవాత విశ్వనాధానికి కొంచెం పొట్ట వచ్చింది.

అప్పటికే పెళ్లయి రెండేళ్లు దాటింది. ఒక కూతురు.

అన్నవరం వెళ్లి గుండు గీయించుకున్నాడు.


ఇప్పుడతను మెల్లిగా నడుస్తాడు.

ఆఫీసు పన్లు మెల్లిగా చేస్తాడు.

మెల్లిగా మాటాడతాడు.

అతను ఉద్యోగంలో చేరిన ఏడాదే అనుపమ చటర్జీ బదిలీ అయి వెళ్లిపోయింది. రెండేళ్ల తరవాత ఆమె ఎవరో మళయాళీ చిత్రకారుణ్ని పెళ్లి చేసుకుందని తెలిసింది. టైపిస్టుతో అన్నాడు విశ్వనాథం.

"వీడెవడోగానీ బంగారుబాతులాంటి పెళ్లాన్ని సంపాయించాడ్రా."



## వాలిన రూపం

ఆ పైన అల దాని మోకాలు
మారింది శిలగా

ఆమె జఘనవగమ్మీద
లంగరేశాను నేను

హోర్మర చీకట్లలో
నిద్రాణమై

– ఆంగ్లం: డొనాల్డ్ హాల్
– తెలుగు: కె.సదాశివరావు